## క్లుప్తంగా

### సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ స్వప్న, నాయకులు

**హయత్‌నగర్:** మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న అన్నారు. 20వ వార్డు సన్‌రైజ్ కాలనీలో రూ.6లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను మంగళవారం ఆమె ప్రారంభించారు. మున్సిపాలిటీలోని అన్ని కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పిస్తామన్నారు.అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలన్నారు. స్థానిక కౌన్సిలర్ జోర్క గీతా శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణ, డీఈఈ అశోక్‌కుమార్, నాయకులు కొండల్, రవి తదితరులు పాల్గొన్నారు.

### పడకల్‌లో పంటల పరిశీలన

**తలకొండపల్లి:** మండల పరిధిలోని పడకల్‌లో మండల వ్యవసాయాధికారి రాజు మంగళవారం పర్యటించారు. మొక్కజొన్న, వరి పంటను ఆయన పరిశీలించారు. సస్యరక్షణ చర్యలను తీసుకోవడంతో పాటు పంటను యజమాన్య పద్ధతిలో సాగు చేసుకోవాలని సూచించారు. పంటల తెగుళ్లను గుర్తించి, వ్యవసాయాధికారుల సూచనల మేరకు మందులను పిచికారీ చేసుకోవాలన్నారు. అనంతరం పంట ఎదుగుదల, తెగుళ్ల నివారణ చర్యలు, మందులను వాడే విధానం, తదితర అంశాలపై చర్చించారు.

### సైబర్ సెక్యూరిటీ, పర్యావరణంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

**తుర్కయంజాల్:** విద్యానగర్‌లోని వివేకానంద గవర్నమెంట్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల బృందం మంగళవారం పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్‌లో ప్రత్యేక శిబిరంలో భాగంగా పోస్టర్ల ప్రదర్శన నిర్వహించారు. ఇంజాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, మత్తు పదార్థాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై రంగురంగుల ఛార్టులపై ఆలోచనాత్మక చిత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిల్మానాయక్, ఎస్‌ఎంసీ చైర్మన్ కృష్ణగౌడ్, సీడ్స్ ఫౌండర్ రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్‌గా విజేందర్




విజేందర్‌కు నియామకపత్రం అందిస్తున్న అర్జున్‌రావ్

**ఆమనగల్లు:** ఆమనగల్లు మండలం బీఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా మండల పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన కొప్పు విజేందర్‌ను నియమించారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావ్ సోషల్‌మీడియా కన్వీనర్‌గా కొప్పు విజేందర్‌కు నియామకపత్రం అందించారు. మండల వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మండల బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి శంకర్, నాయకులు పరమేశ్, వెంకటయ్య, కిరణ్, జంగయ్య, తానయ్య, భీమయ్య, అల్లాజీ, రవి, గిరి తదితరులు పాల్గొన్నారు.

### ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

నోడల్ అధికారి జంగయ్య



పదో తరగతి విద్యార్థులతో ఉపాధ్యాయులు

**కడ్తాల్:** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని నోడల్ అధికారి జంగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జంగయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు తమతల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదివి వారి కలలను నెరవేర్చాలన్నారు. ప్రణాళిక ప్రకారం చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని, జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జంగయ్య, ఉపాధ్యాయులు రాఘవేంద్రచారి, జనార్దన్‌రెడ్డి, శోభారాణి, శ్రీనివాసచారి, జంగయ్య, చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



హాజరైన బీఆర్‌ఎస్ శ్రేణులు

# సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు
- ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టండి
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పిలుపు

**కడ్తాల్:** రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీకి కొండంత అండ అని బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళన జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్‌లో మంగళవారం మండల అధ్యక్షుడు పరమేశ్ అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకతీతంగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని అన్నారు. విపక్షాల విమర్శలను తిప్పికొడుతూ వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం వైపు దేశం మొత్తం చూస్తోందని మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పాలనను దేశ ప్రజలందరు కోరుకుంటున్నారని ప్రజల అభీష్టం మేరకే దేశ రాజకీయాల్లో మార్పు కోసం బీఆర్‌ఎస్ పార్టీగా రూపాంతరం చెందారని అన్నారు.

**ప్రతిపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి**

పార్టీ శ్రేణులు ప్రతిపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకం త్వరలోనే 4 వేల ఇళ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీఆర్‌ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, వైస్ ఎంపీపీలు ఆనంద్, ఆనంత్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్‌లు భారతమ్మ, నర్సింహగౌడ్, సులోచన సాయిలు, లోకేశ్, ఎంపీటీసీలు గోపాల్, లచ్చిరామ్‌నాయక్, ప్రియారమేశ్, మార్కెట్ డైరెక్టర్‌లు నర్సింహగౌడ్, లాయక్‌అలీ, నాయకులు భాస్కర్‌రెడ్డి, జహంగీర్‌అలీ, ఇర్షాద్, నారాయణ రాజేందర్‌యాదవ్, నర్సింహ, వెంకటేశ్ ఉన్నారు.

# ఉత్తమ పంచాయతీలకు పురస్కారాలు



మంత్రి సబిత, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి చేతులమీదుగా అవార్డులు అందుకుంటున్న సర్పంచ్‌లు

**అబ్దుల్లాపూర్‌మెట్:** ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీలకు అందించే దీన్ దయాల్ ఉపాధ్యాయ సతత్ వికాస్ పురస్కార్ అవార్డుకు అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని మజీద్‌పూర్, గుంతపల్లి, బండరావిరాల, అనాజ్‌పూర్ గ్రామాలు ఎంపిక య్యారు. ఈ మేరకు ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు పోచంపల్లి సుధాకర్‌రెడ్డి (మజీద్‌పూర్), కరిమెల వెంకటేష్ (గుంతపల్లి), కవాడి శ్రీనివాస్ రెడ్డి (బండరావిరాల), కావలి రంగయ్యముదిరాజ్ (అనాజ్‌పూర్)తో పాటు పంచాయతీ కార్యదర్శులకు జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా మంత్రి సబితారెడ్డి, కలెక్టర్ హరీష్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి చేతుల మీదుగా పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రేఖా, జెడ్పీటీసీ దాసుగౌడ్, ఎంపీడీఓ మమత, ఎంపీఓ వినోద తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ బడ్జెట్ రూ.18.94 కోట్లు



బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ స్రవంతి

- చైర్‌పర్సన్ అధ్యక్షతన బడ్జెట్ ప్రత్యేక సమావేశం
- ముగ్గురు సభ్యులతోనే ఆమోదం తెలిపిన కౌన్సిల్

**ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి సంబంధించి 2023–24 సంవత్సరానికి గాను రూ.18.94 కోట్ల అంచనా బడ్జెట్‌ను కౌన్సిల్ సమావేశంలో ఆమోదించారు. బడ్జెట్ ప్రత్యేక సమావేశాన్ని చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఇందులో ప్రధానంగా రూ.1.41 కోట్లను సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు, రూ.2.65 కోట్లు సిబ్బంది జీతభత్యాలకు, రూ.1.28 కోట్లు గ్రీన్ బడ్జెట్‌కు, రూ.1.33 కోట్లు పారిశుద్ధ్య నిర్వహణకు, రూ.74 లక్షలు పరిపాలన నిర్వహణకు, 70 లక్షలు మిగులు బడ్జెట్‌గా ఆమోదించినట్లు చైర్‌పర్సన్ వెల్లడించారు. 2022–23 సవరణ బడ్జెట్, 2023–24 అంచనా బడ్జెట్‌పై నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశానికి చైర్‌పర్సన్ స్రవంతి, ముగ్గురు కౌన్సిలర్లు మాత్రమే హాజరయ్యారు. కోరం లేకపోవడంతో సోమవారం బడ్జెట్ సమావేశం వాయిదా పడింది. అయితే రెండోసారి నిర్వహించే బడ్జెట్ సమావేశంలో కోరం లేకున్నా హాజరైన సభ్యులతో వార్షిక అంచనా బడ్జెట్‌ను ఆమోదించవచ్చునని ఈ సందర్భంగా కమిషనర్ యూసుఫ్ తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఈర్లపల్లి సునీత, ఆకుల మమత, మోహన్‌నాయక్, కోఆప్షన్ సభ్యులు ఎండీ.షహనాజ్ బేగం, డీఈఈ యాదయ్య, జేఏఓ సంతోషి, సీనియర్ అసిస్టెంట్ శివలింగం పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి

ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి

**తలకొండపల్లి:** కల్కిదోనగుట్ట గోపాలస్వామి ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చుక్కాపూర్ కల్కిదోనగుట్ట గోపాలస్వామి ఆలయంలో మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండరీ ట్రస్టు చైర్మన్ సిద్ధాంతి పట్టాభిరామశర్మ, అర్చకులు కృష్ణమూర్తి, శ్యాంసుందర్, జంగయ్య, ప్రేమోజీ, శంకర్, శ్యాంసేట్, ఫౌండేషన్ సభ్యులు, రాఘవేందర్, నరేందర్‌గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

**క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..**

క్రీడలుశరీర ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసానిస్తాయని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సంఘాయిపల్లితండాలో మంగళవారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నమెంట్లు అభినందనీయమన్నారు. కల్కిదోనగుట్ట ఆలయ క్రియాశీలక సభ్యులు కృష్ణమూర్తి, శంకర్‌నాయక్, గోపాల్, లక్ష్మణ్, బాటానాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ సభ్యులతో రాఘవేందర్‌రెడ్డి

**చెన్నకేశవ స్వామి ఆలయంలో..**

**ఆమనగల్లు:** ఆలయాల అభివృద్ధికి ఐక్యతా ఫౌండేషన్ సహకారం అందిస్తుందని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చెప్పారు. మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామంలోని చెన్నకేశవ దేవాలయంలో మంగళవారం ఆయన పూజలు నిర్వహించారు. చెన్నకేశవ ఆలయం అభివృద్ధికి ఫౌండేషన్ ఆర్థిక సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఉపసర్పంచ్ రామచంద్రయ్య, స్థానికులు రఘుకిశోర్‌రెడ్డి, యాదయ్య, నర్సింహా, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సూదిని జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

### అబ్దుల్లాపూర్‌మెట్ మసీద్‌లో ఇఫ్తార్ విందు

**అబ్దుల్లాపూర్‌మెట్:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని మసీద్‌లో స్థానిక మైనార్టీ సంక్షేమ సంఘం నాయకుడు ఎండీ.నసీరుద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్‌విందులు మతసామరస్యానికి ప్రతీకలన్నారు. స్థానిక మైనార్టీ పెద్దలు, యవకులు పాల్గొన్నారు. ఇఫ్తార్‌కు ముందు మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

### వైద్యశిబిరానికి స్పందన

**ఆమనగల్లు:** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్ కామినేని హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని మాజీ జెడ్పీటీసీ సభ్యులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. శిబిరంలో ట్రస్టు సభ్యుడు, డాక్టర్ ఉప్పల అఖిల్ ఆధ్వర్యంలో 265 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపాతి రజిత, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు కొండయ్య, విజయ్, వెంకటేశ్, మహేశ్, శేఖర్, జగన్, అంజద్, కిశోర్, బిక్కు, అనిల్, కృష్ణ, శేఖర్, రమేశ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఈజీఎస్ పనుల పరిశీలన

**ఆమనగల్లు:** మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో పల్లెప్రగతిలో భాగంగా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఎంపీడీఓ రాఘవులు మంగళవారం పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. నర్సరీ, వైకుంఠదామం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. అనంతరం ఈజీఎస్ పనులను పరిశీలించి కూలీలకు పలు సూచనలు చేశారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

**తలకొండపల్లి:** మండల పరిధిలోని రాంపూర్‌కు చెందిన శమంతకు రూ.32,000, మాదు రాంరెడ్డికి రూ.28,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో మంజూరయ్యాయి. మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ మంగళవారం వెల్జాల్‌లో బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం, హరిమోహన్‌రెడ్డి, జంగయ్య, బాలకుమార్‌గౌడ్, నరోత్తంరెడ్డి, పర్వతాలు, బాలకృష్ణ, తిరుపతిరెడ్డి, రాజు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ట్రస్టు ఆర్థికసాయం

**తలకొండపల్లి:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన అలివేలు (54) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం రూ.6,000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

### చిరుధాన్యాలపై అవగాహన

**తలకొండపల్లి:** మండల పరిధిలోని యడవల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ అభియాన్–పోషణ పక్వాడలో భాగంగా చిరుధాన్యాలపై బాలింతలు, గర్భిణులు, మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.చిరుధాన్యాలను ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయని వివరించారు. చిరుధాన్యాలతో ఎదిగే పిల్లలకు అన్నిరకాల పోషకాలు అందే అవకాశముంటుందని రోజూవారి ఆహారంలోపోషకాహారం తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్ సుజాత, హెచ్‌ఎం అంజయ్య, మహిళలు పాల్గొన్నారు.

# కోరం లేకుండా బడ్జెట్ ఎలా ఆమోదిస్తారు



కమిషనర్ యూసుఫ్‌ను నిలదీస్తున్న కౌన్సిలర్లు

- మున్సిపల్ కమిషనర్‌ను నిలదీసిన కౌన్సిలర్లు
- చైర్‌పర్సన్‌తో కుమ్మక్కయ్యారంటూ నిలదీత
- అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఇబ్రహీంపట్నం:** కోరం లేకుండా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశాన్ని ఏలా నిర్వహిస్తారని కమిషనర్ యుసుఫ్‌ను కౌన్సిలర్లు నిలదీశారు. చైర్‌పర్సన్ కప్పరి స్రవంతికి అధికార బీఆర్ఎస్ కౌన్సిలర్ల మధ్య కొన్నినెలలుగా విభేదాలు చోటుచేసుకోని తారాస్థాయికి చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవలకాలంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశాలకు బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన పలువురు కౌన్సిలర్లు డుమ్మా కొడుతున్నారు. దీంతో కోరం లేక సమావేశాలు వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ దశలో 2023–24 వార్షిక అంచనా బడ్జెట్ సమావేశం చైర్‌పర్సన్ స్రవంతి అధ్యక్షతన మంగళవారం జరిగింది. అనంతరం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్‌తో అధికార పార్టీ బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు, మరో ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వివాదానికి దిగారు. ప్రజల చేత ఎన్నికైన కౌన్సిలర్లు లేకుండా బడ్జెట్ సమావేశాన్ని ఎలా జరుపుతారంటూ ప్రశ్నించారు. కలెక్టర్ ఆదేశానుసారమే సమావేశం నిర్వహించినట్లు తెలిపిన కమిషనర్ కార్యాలయం నుంచి బయటకు వెళ్లడంతో కౌన్సిలర్లు ఒక్కసారిగా మండిపడ్డారు. కొద్దిసేపటికి తిరిగి కార్యాలయానికి వచ్చిన కమిషనర్ యూసుఫ్‌పై కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చైర్ పర్సన్ స్రవంతితో కమిషనర్ యూసుఫ్ కుమ్మక్కయ్యారని వెంటనే కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని నినాదాలు చేసారు. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో కౌన్సిలర్లు శాంతించారు. కోరం లేకున్నా కమిషనర్ బడ్జెట్ సమావేశం నిర్వహించడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆకుల యాదగిరితోపాటు కౌన్సిలర్లు కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం మున్సిపాలిటీకి వచ్చి విచారణ జరిపుతామని అదనపు కలెక్టర్ హామీ ఇవ్వడంతో కౌన్సిలర్లు శాంతించారు.

# నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

**కడ్తాల్:** కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవత శివాలయ, రామాలయాల్లో కొలువైయున్న శ్రీ కోదండరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 3రోజుల పాటు ఉత్సవాలు కొనసాగనున్నాయి. వేడుకల్లో భాగంగా శ్రీ సీతారాములవారి పరిణయ మహోత్సవాన్ని తిలకించేందుకు జిల్లాతో పాటు హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేక వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆలయ ఈఓ స్నేహలత, ఫౌండర్ ట్రస్టీ శిరోలీ తెలిపారు. హైదరాబాద్ నుంచి 44 కిలో మీటర్ల దూరంలో కడ్తాల్ మండలం మైసిగండి సమీపంలో ఈ ఆలయం ఉంది. ప్రతి 5 నిమిషాలకు కల్వకుర్తి, హైదరాబాద్ నుంచి బస్సు సౌకర్యం కలదని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో రామచంద్ర స్వామివారు

# డాక్టర్ జంప్లానాయక్‌కు సన్మానం



డాక్టర్ జంప్లానాయక్‌ను సన్మానిస్తున్న నాయకులు

**కడ్తాల్:** మండల కేంద్రంలో వైద్య కేంద్రాన్ని నిర్వహిస్తూ కడ్తాల్ పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలందిస్తున్న గిరిపుత్రుడు డాక్టర్ జంప్లానాయక్.. కేఎన్‌ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ నిర్వహించిన ఎంసీహెచ్ కార్డియో థొరాసిక్ సర్జరీ (ఓపెన్‌హార్ట్ సర్జరీ) విభాగ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కడ్తాల్‌లో డాక్టర్ జంప్లానాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ మాట్లాడుతూ.. పేద ప్రజల డాక్టర్‌గా జంప్లానాయక్ అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయమని.. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, నాయకులు సత్యం యాదవ్, శంకర్‌నాయక్, చంద్రునాయక్, కోత్యానాయక్, లక్ష్మయ్య, తిరుపతిరెడ్డి, భరత్‌యాదవ్, రామకృష్ణ, జగన్, రవి, బాల్‌రాజ్, సర్పంచ్ రామునాయక్ తదితరులు ఉన్నారు.

# సాగుకు ఆధునిక పరికరాలు అందించండి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**హయత్‌నగర్:** రైతుల సంక్షేమమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని కొహెడాలో రైతు సేవా సహకార సంఘం గోదాంలో జరిగిన తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం 48వ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. సంఘం విస్తరణకు పీఎస్‌సీఏస్‌కు 5 ఎకరాల భూమిని ప్రభుత్వ కేటాయించిందని.. రైతుల పంటలను నిల్వ చేసుకునేందుకు ఇక్కడ గోదాంను కూడా కట్టారని మరో గోదాంను కూడా త్వరలో నిర్మిస్తామని తెలిపారు. సొసైటీ రూ.300 కోట్ల టర్నోవర్‌తో అభివృద్ధి చెంది మిగితా సొసైటీలకు ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. రైతులకు ఆధునిక పరికరాలను అందించేందుకు సొసైటీ కృషి చేయాలన్నారు. సొసైటీ చైర్మన్ సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్‌డీసీసీబీ చైర్మన్ బి.మనోహర్‌రెడ్డి, సీఈఓ శ్రీనివాస్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవ రెడ్డి, కుతాడి నర్సింగ్‌రావు, చాపల యాదగిరి, కొండ్రు స్వప్న, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణరెడ్డి, సంఘం సీఈఓ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

# మహిళా సాధికారితకు కృషిచేద్దాం

రొటరీ క్లబ్ గవర్నర్ ప్రభాకర్

**ఇబ్రహీంపట్నం రూరల్:** మహిళా సాధికారిత కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని రొటరీ క్లబ్ గవర్నర్ కె.ప్రభాకర్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని తులేకలాన్ గ్రామంలో హైదరాబాద్ సెంట్రల్ రొటరీక్లబ్ ఆధ్వర్యంలో గ్రామ వికాస్ ప్రాజెక్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలకు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన రొటరీక్లబ్ గవర్నర్ కె.ప్రభాకర్, గ్రామవికాస్ హెడ్ ఝాన్సీ మాట్లాడుతూ.. గ్రామంలోని యువతీ యువకుల కోసం మహిళా సాధికారితకై మొదట ఎనిమిది కుట్టు మెసీన్లతో శిక్షణ ప్రారంభించామన్నారు. డైరెక్టర్ కిరణ్ ప్రేరణతో సినర్జీ ఫౌండేషన్, ఏవీఐఎస్ హాస్పిటల్ సహకారంతో రెండు రోజుల పాటు 1500 మందికి హెల్త్ క్యాంపులు నిర్వహించామని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి రొటరీ క్లబ్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ నాగమణి, ఏఈ ఇంద్రాసేనారెడ్డి, డైరెక్టర్ జానకి ప్రేరణ, డాక్టర్ నాగభూషన్, గౌసియా, శాంతి, ఎస్తర్‌ల తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

### కాంగ్రెస్ సత్యాగ్రహ సంకల్ప దీక్ష

**ఇబ్రహీంపట్నం:** రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఇబ్రహీంపట్నంలో మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో సత్యాగ్రహ సంకల్ప దీక్ష చేపట్టారు. కేంద్రం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తగినరీతిలో బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు.



సత్యాగ్రహ సంకల్ప దీక్షలో నేతలు

# చెత్తరహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం



ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ శ్యాంసుందర్

మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్

**ఆమనగల్లు:** ఆమనగల్లు మున్సిపాలిటీని చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ స్పష్టం చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం మున్సిపల్ సిబ్బంది, స్థానిక యువజన సంఘాల సభ్యులకు స్వచ్ఛభారత్ మిషన్, పట్టణ ప్రగతిపై అవగాహన కల్పించారు. చెత్తను సేకరించేటప్పుడు తడి, పొడి చెత్తను వేరుచేసి సేకరించాలని సూచించారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామంలో స్వచ్ఛ మహిళా ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్‌పై మహిళా సంఘాల సభ్యులకు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కమటం రాధమ్మ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### ఈద్గా సమస్యలను పరిష్కరిస్తాం

**కడ్తాల్:** మండల కేంద్రంలోని ఈద్గా వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఈద్గాను మైనార్టీ నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈద్గా వద్ద సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, మౌలానా జహీరుద్దీన్, నిజాం, యూసఫ్, మోహిన్ ఇమ్రాన్, స్థానిక నాయకులు రాఘవేందర్, లింగం, యాదగిరి తదితరులు ఉన్నారు.